యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ RNI APTEL / 2006 / 17980
Regd. VSP / 142 / 2018 - 2020

CHRISTAVANAADU,
P.B.No. : 2, Old Dairyfarm(Po),
Adarsh Nagar,
Visakhapatnam - 530 040.


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి Vol 13 | సంచిక No 11 | 2019 జనవరి January 16-31 | పేజీలు Pages 8 | వెల Rate ₹ 5

CHRISTAVANAADU REGD.NEWS PAPER TELUGU FORTNIGHTLY
PUBLISHED FROM VISAKHAPATNAM ఎడిటర్ : వై.కనకరాజు 7981542666

## యేసుక్రీస్తు



**యేసుక్రీస్తు** – ప్రపంచంలో అత్యధికులచే ఆరాధించ బడుతున్న పేరు. అలాగే అనేకులకు వివాదాస్పదంగా కన బడుతున్న లేక వినబడుతున్న పేరు. మరనేకులకు ప్రవక్తగా పరిచయం కాబడిన పేరూ అదే! మాబోటి అనేకులకు ఆ పేరు కలిగిన వ్యక్తి దేవుని కుమారుడని, దేవుని వాక్యమని తెలియజేయబడింది. అలాగే ఆయన మరెన్నో ప్రత్యేకతలు కలిగిన వారని, దేవుడు లోకాన జన్మిస్తే తనలానే ఉంటాడని ఆయన భువిపై నడయాడినప్పుడు తనలోనే దేవున్ని చూపిన వ్యక్తని పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. **2**లో



**నచ్చినపని కాదు, ఇచ్చినపని చేయాలి**

***- డా.గరికపాటి నరసింహారావు***

**శరీర రోగానికి - వైద్యుడు, హృదయ రోగానికి - దేవుని మాటలు అవసరం.**

***- రెవ.డా.నిరీక్షణ కె. కంచర్ల, హైద్రాబాద్***





**గుర్తొచ్చినప్పుడు ప్రేమ చూపడం కాదు, గుర్తుపెట్టుకొని ప్రేమచూపాలి.**

***- జగపతిబాబు***

'స్వాగతం' సినిమాలో

## సంఘాల్లో దీవెనలు తక్కువ అవడానికి కారణం?



నేటి దినాల్లో బోధకులు పిలవబడుతున్నారు.. బోధిస్తున్నారు. పిలుస్తారు కాబట్టే వీరు వెళ్లి బోధిస్తే వింటున్నారు. అలానే అనేకచోట్ల జరుగుతుంది. అందువల్లే సంఘాలకు దీవెనలు ఆలస్యమౌతుంటాయి. అలా కాకుండా దేవుడు వారికేమి చెప్పమన్నాడు అని నేను (భోధకులు), దేవుడు మాకేమి చెబుతాడోయని పిలిచేవారు భావిస్తూ.. భయభక్తులతో విని ఆచరిస్తే అందరికీ ఆశీర్వాదాలొస్తాయి.

రెవ.డా. డి.ఎస్.ఎన్.రాజు, గ్రేస్ ఫెలోషిప్, గాజువాక, విశాఖపట్నం.

మారాలి మారాలి మనిషి నీవే మారాలి
మారిన మనస్సు దేవునికిస్తే మార్గం వస్తుంది.
నీకు జీవమునిస్తుంది – నిత్యజీవమొస్తుంది.

1. వాక్యము ద్వారా యేసుని
   నీవు తెలుసుకోవాలి సత్యమును
   నీవెప్పుడు మరువక ఉండాలి
   భాష్యములుగా నీవెప్పుడు ధరించుకోవాలి
2. కడబూర మ్రోగగా నీవు కదలి రావాలి
   మహిమ శరీరము నీవు ధరించుకోవాలి
   ఆ మహిమలో నీవు యేసురాజును
   చేరుకోవాలి
3. ప్రతీ ఆదివారం నీవు గుడికి రావాలి
   జీవమనే వాక్యము నీవు భుజించుండాలి
   జీవితానికి పరమార్థం నీవే పొందుకోవాలి



**రెవ.ఎం.ఎ.నాయుడు**
**విజయనగరం**

## లోకోక్తులు

➤ **తన వృత్తిని పవిత్రంగా, గౌరవంగా భావించే వ్యక్తి ఒక క్షణం కూడా సోమరిగా ఉండలేడు. - గాంధీజీ.**

➤ **పిల్లల్లో ఏదైనా మార్పుతీసు కురావాలంటే అది పెద్దలను కూడా మార్చగలదా లేదా అని పరిశీలించుకోవాలి. - కార్ల్ జంగ్**

## ...ఇవా దేవుని సేవలు?!

**● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ? ● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ? ● సిడిలు పుస్తకాలు అమ్మడం**

**ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్**

**తెరారాధనలతో.. కార్పొరేట్ హంగులతో.. మెరిసిపోయే బోధకులున్న చోటికెళ్తున్న విశ్వాసులారా!**

## అవి సినిమాహాళ్లా? లేక చర్చిలా?
## మీరు విశ్వాసులా? లేక ప్రేక్షకులా?
## వారు సేవకులా? లేక సినీ హీరోలా?
## మీరు యేసుకి ఫాలోవర్సా? లేక సేవకుల ఫాలోవర్సా?

**జవాబు చెప్పాల్సిన తరుణమాసన్నమైంది! జవాబు చెప్పగలవారెందరు?!**

**తెరారాధనలు, గారడీ విద్యలు చేస్తూ బోధకుల ముసుగుతో భ్రమపరుస్తున్న చోట్లకి ఆరాధనలంటూ బయల్దేరుతున్న చదువుకున్నోళ్లైన విశ్వాసుల.. కాదుకాదు ప్రేక్షకుల పరిస్థితే ఇలా ఉంటే ఆమాత్రం ఈమాత్రం చదువుకున్నోళ్ల పరిస్థితేంటి? ఇక నెరా చదువులేని వారి గతి ఏంకాను? ఇత్యాది ప్రశ్నలెన్నో ఈమధ్యకాలంలోనే క్రైస్తవంలో ఉత్పన్నమౌతున్నాయి.**

దీనంతటికి కారణం – సేవకుడంటూ బయల్దేరుతున్నవారు ఓ చోటే ఉంటూ ఇతర జిల్లాల్లోనూ తెరలపై తమ దర్పాన్ని చూపెడుతూ ప్రసంగాలు చేస్తున్న వారే అంటున్నారు ఈ సంగతులు వింటున్న, చూస్తున్న అనేకులు.

సినీ ప్రేక్షకుల్లా ప్రవర్తిస్తున్న విశ్వాసుల్లారా? కాస్త ఈ సంగతులను గ్రహించండి. మీ క్రేజ్ ఆ యా బోధకులకు ఆస్తుల్ని కూర్చిపెట్టచ్చేమోగాని మనల్ని పిలిచిన దేవుని సేవకు ఏమాత్రం ఉపయోగపడట్లేదన్న నిజాన్ని గుర్తెరగండి. ఇప్పుడైనా ఆలోచించండి.. లేకుంటే ఇంకెప్పుడాలోచిస్తారు? ఇకపైనైనా మీ కుటుంబాల్లో చర్చించుకోండి! మిమ్మల్ని ఓనాడు క్రీస్తు బోధలతో రక్షణలో బలపర్చిన మీ తొలినాటి సేవకుల్ని గుర్తుచేసుకోండి.. సహకరించండి. లేదా మీ ఊర్లో, వీధిలో ఉండే యథార్థవంతులైన సేవకులకు సహకారులుగా ఉండండి. అని ఈ సంగతులెరిగిన అనేకమంది పెద్దలు, వాక్యాసక్తిపరులు కోరుతున్నారు. ఏమంటారు?

**– బ్రదర్ వైకెయార్,** హోలి బైబ్లిసిస్ట్.

లోపలి పేజీల్లో..



విశ్వాసుల ప్రార్థనలు తోడుగా ఉంటాయి **2**



ప్రాముఖ్యమైన పరిశుద్ధాత్మ బహుమానం **4**




అకారాది వాడుక శబ్దార్థాలు **5**



వృద్ధాప్యం మానవులకు శాపం కారాదు **5**

*LAST CHANCE TO JOIN*
**MBBS / MD, IN PHILIPPINES FOR 2018**
***Pay only Rs.2,50,000/-*** *(Including College fee, Visa Process, Flight Tickets & Etc.).*
**We will take the Students to join in this month of November. NEET exam not required.**
***Golden Chance Hurry up. Only few seats Available.***
*Please contact for immediate Admission and more details :*
***M.Joshua & Danielson***
**+91 9866 060 731** (Whatsapp also same number)
***New Hope Educational Consultancy***
***Address : Deepthisree Nagar, Madinaguda, Hyderabad.***

**(మొదటిపేజీ తరువాయి)** తద్వారా ఆయన దేవుడని తెలియబడింది. అదే ఎందరో సువార్తికుల ద్వారా మరనేకులకు తెలియ బడుతోంది. భువిపై యేసు పుట్టక ముందునుంచీ దేవుడేర్పరచుకున్న జనాంగానికి ఆయన గురించి ఆ యా ప్రవక్తలచే తెలపబడుతూనే ఉంది. అయినా వారిలో ఎందరో దాన్ని గ్రహింపలేక పోయారని పరిశుద్ధ గ్రంథములో చదువగలం. అలాగే ఆయన మరణం.. తదనంతరం తిరిగి లేచుటను గురించీ ముందే చెప్పబడినట్లు చదువగలం. అలా ఓ వ్యక్తి పుట్టకముందు, మరణం తర్వాతా జరిగే సంభవాలను గురించి రాయబడి గ్రంథస్తం చేయబడ్డం ఆశ్చర్యం. దానికి సాక్ష్యం పరిశుద్ధ గ్రంథం. ఇది ఆయనను ప్రకటిస్తున్న వారి బోధల్లోని సారాంశం.


యేసుక్రీస్తు

యేసుక్రీస్తుని గురించి ప్రకటన ఎంతగా జరుగుతుందో అందుకు తగ్గట్లే ఆయనకు వ్యతిరేకంగా కూడా అనేక చోట్ల ప్రకటన జరుగుతోందన్నది కనబడే, వినబడే నిజం. దేవుని మాటల్లోగల సారాంశాన్ని ఎరిగి గ్రహించిన వారికి వ్యతిరేకంగా జరిగే ప్రకటనలు అంత ఎన్నదగినవిగా అనిపించవు. అందుక్కారణం – వ్యతిరేక ప్రకటనల్లోగల డొల్లతనమేనని చెప్పక తప్పదు.

యేసుక్రీస్తు – ఈ పేరు వివాదం కాకపోతే బాధపడాలేగాని వివాదమైతే కించిత్ కూడా బాధపడాల్సిన అవసరం లేదన్నది దేవుని వాక్యంలోపట్టున్నవారి వాదన. అందుకు రుజువు ఆనాడే చెప్పబడి, పరిశుద్ధ గ్రంథంలో లిఖితంకాబడిన ఈ వాక్యమే అంటున్నారు.

**..దీవించి – ఇదిగో అనేక హృదయాలోచనలు బయలుపడునట్లు, ఇశ్రాయేలీయులలో అనేకులు పడుటకును తిరిగిలేచుటకును <u>'వివాదాస్పదమైన'</u> గురుతుగా ఈయన నియమింపబడియున్నాడు ★**

యేసు రోజుల పసివానిగానే ఉన్నప్పుడు చూచిన ఓ భక్తుడైన సుమయోను ద్వారా దేవుడు పలికించిన దీవెన వచనాన్నే పైన మీరు చదివారు. అవును, నాడు నేడే కాదు.. కడవరకూ యేసు వివాదాస్పదులేనని ఖండితంగా చెబుతోందా వాక్యం. అయితే వివాదానికి కారణమైన ఇతరులమాటలు, రాతల్లో గల వాటిని పరిశుద్ధ గ్రంథంలో పరిశీలించి చదివి గ్రహిస్తే వాటి ద్వారానూ దేవుని వాక్యపు లోతులు మరెన్నో మనము ఎరుగగలం. తద్వారా ఆ యా వివాదాస్పదమైన వాటిని ఖండించగలం.. ఒప్పించగలం. ఇది దేవుని ఏర్పాటు. అందుకు రుజువుగానే అటువంటి సంగతులెన్నో యేసు జన్మించినప్పటి నుంచి రాయబడిన సువార్తలు, పత్రికల్లో మనకు కనబడుతున్నాయి.

యేసుక్రీస్తుని ఒప్పని వారు ఎన్నో విధాల ఆయన్ని చిక్కుపరచాలని చూసారు.. పరచలేకపోయారు. తద్వారా దేవుడు ఓ మనిషిలా జీవిస్తే ఎలా ఉంటారో అలా యేసు జీవించారన్న సాక్ష్యం పొందారు. ఆ మాదిరినే శిష్యులకు ఆయన చూపారు.. వారూ దాన్నే అనుసరించారు.. ఆనాడున్న అనేకులకు తమ జీవన విధానంలో చూపారు. అందుకు సాక్ష్యంగానే ఆ కాలంలోనే జరిగిన అనేక సంభవాలను పరిశుద్ధ గ్రంథం తనలో ఇముడ్చుకుంది.. లోకాన యేసుకి సాక్ష్యమిస్తోంది. ఓ ఆధ్యాత్మిక నాయకుడు ఎట్లుండాలోనన్నది లోకానికి ప్రస్ఫుటపరచింది యేసు జీవన విధానం అనుట నిర్వివాదం. అందుక్కారణం – ఆయన భువిపై దేవుని కొరకు జీవించారు.. దేవునిలా జీవించారు. తనకోసం స్థలాలు, పొలాలు, ఆస్తులు కూర్చుకోలేదు. ఆయన శిష్యులూ అలానే జీవించారు. 'భువిలో తలవాల్చుటకు తనకు చోటు లేదని చెప్పుకున్న ఒకే ఒక వ్యక్తి యేసు. క్రైస్తవులకు ఆయనే దేవుని శక్తి' ఇదో క్రైస్తవ నినాదం. తన వారిని ఒకలా, పరాయి వారిని ఒకలా చూడని వ్యక్తి యేసు. అందుకు రుజువు – తన తల్లినీ అన్నదమ్ములను గురించి యేసు పలికిన మాటలే! ఆ మాటల సారాంశం – దేవుని మాటలు వింటూ అందుకనుగుణంగా జీవించే వారే తన వారని, మరెవరూ కాదని నిష్కర్షగా ప్రకటించారు యేసు. అటువంటి యేసుక్రీస్తుని మాదిరిగా తీసుకొని లోకాన జీవనం సాగిస్తున్న మా బతుకెంత ధన్యమోగదాయని క్రైస్తవులైన వారందరూ ఆయన్ను స్తుతిస్తుంటారు. తద్వారా దేవునికి స్తోత్రము చెల్లిస్తుంటారు.

# విశ్వాసుల ప్రార్ధనలు తోడుగా ఉంటాయి


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

దేవుని కోసం నిలబడినవాడు ఒక్కడే అయినా అతడు మహా సైన్యంతో సమానం. మన పోరాటం దేవునికోసమే అయితే మనం ఎంతమంది ఉన్నామన్నది ప్రాధాన్యతలేని విషయం. కర్మెలు పర్వతం మీద విశ్వాస యాగం చేసి నిజమైన దేవుడు ఎవరో రుజువు చేసిన ఏలియా ప్రవక్త విషయంలో అదే జరిగింది. ప్రజలంతా బయలు దేవతను పూజిస్తూ నిజదేవుణ్ణి మర్చిపోయిన నేపథ్యంలో, అనూహ్యంగా, లోకపు పోకడలకు విరుద్ధంగా, ఏలియా ఒక్కడే దేవుని కోసం నిలబడ్డాడు, దేవుని నామానికి మహిమను తీసుకువచ్చాడు. అయితే ఇంతటి ఘనవిజయం తరువాత కూడా ఏలియా తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనయ్యాడు. దేవుని కోసం రోషంతో పోరాడి నిలిచే విషయంలో ఇశ్రాయేలు దేశమంతటిలో తాను ఒంటరివాడినయ్యానని వాపోయాడు (1 రాజులు 19:10,14) అయితే అది నిజంకాదని, బయలు అనే అన్య దేవునికి మొక్కని ఇశ్రాయేలీయులు ఇంకా ఏడువేలమంది తనకు ఉన్నారని దేవుడు అతనికి బయల్పర్చి ఓదార్చాడు (1రాజులు 19:18). అంటే కర్మెలు పర్వతం మీద విశ్వాసయాగం చేసిన ఏలియా ప్రవక్త విజయం వెనుక ఏడువేలమంది రహస్య విశ్వాసుల ప్రార్ధనలున్నాయన్నమాట! అప్పుడూ ఇప్పుడూ కూడా ముమ్మాటికి అది నిజం. దేవుని కోసం ఒకరో, ఇద్దరో పోరాడుతూ ఉంటే, బహిరంగంగా బయటికి రాలేని అనేక వేలమంది విశ్వాసుల ప్రార్ధనలు వారికి తోడుగా ఉంటాయి. ఇది ప్రభువు కార్యాలు చేసేవారు అనుభవించే ఆశీర్వాదం. దేవుని కార్యాలు కండబలంతో, సంఖాబలంతో, లోక సంబంధమైన ఆయుధాలతో జరగవన్నది బైబిలు, చరిత్ర చెప్పే సత్యం. చరిత్రలో ప్రతి సంస్కరణ ఉద్యమం కూడా సాతాను శక్తుల నుంచి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొన్నది. అయితే అంతిమ విజయం మాత్రం ప్రభువు బిడ్డలదే అవుతుంది.

సంస్కరణ అనేది నిరంతర ప్రక్రియ. ప్రభువు కోరుకున్న రూపం ప్రతి విశ్వాసిలోనూ ఏర్పడే వరకూ అది సాగుతూనే ఉంటుంది. అందుకే క్రీస్తు ఆత్మీయ ముఖ కవళికలు మనలో స్పష్టంగా ఏర్పడే వరకూ ఈ సంస్కరణ ఉద్యమం సాగుతూనే ఉంటుంది. ఆ ఉద్యమ క్రమంలో ప్రతి విశ్వాసి బయలు దేవుళ్ళను సవాలు చేయాలి. ఒంటరితనాన్ని ఎదుర్కొనాలి. తాత్కాలిక అపజమాలను చవిచూడాలి. అప్పుడప్పుడూ నిరాశానిస్పృహలకూలోను కావాలి. ఇదంతా విశ్వాసి విజయపథంలో అంతర్భాగం. అయితే రహస్య విశ్వాసుల ప్రార్ధనలు ఆ విశ్వాసికి ఎప్పుడూ తోడుగా ఉంటాయి. ప్రభువు అండదండలు ఎప్పుడూ వెన్నంటి ఉంటాయి. మనల్ని లోకం ఎంత గొప్పగా అంచనా వేస్తున్నది? అన్నది మన పరిచర్యకు గీటురాయి కాదు. మన పరిచర్య ప్రభువు నామానికి ఎంత మహిమను తీసుకువస్తోంది అన్నదే ప్రధానమైన అంశం.

# సత్యమేంటో తెలిపేందుకు...!

**❑ 'క్రైస్తవనాడు' వెరువదు ❑ అనవసరంగా ఎవరిపై నింద వేయదు.. నేరం మోపదు.**

దేవుని వాక్యమే సత్యము అన్న బైబిలే నీ (దేవుని) వాక్య సారాంశమే సత్యము అన్నది. వాక్యపు విశ్లేషణ చేసేందుకు లోకజ్ఞానమే చాలదు. దైవాత్మ తోడుండాలి. అనుభవజ్ఞానము కలిగుండాలి. అందుకు తగ్గ జీవితమూ ఉండాలి. లేకుంటే ఆ వాక్యము విన్న వారిలో ఫలించదు. చెట్టు తానో పేరున మనచే పిలవబడుచూ అందుకు తగ్గ ఫలాలనిస్తుంది. అందు విత్తనాలెన్నో ఉండి అవీ అందుకు సంబంధించిన చెట్లుగా పెరిగి పెద్దవై అదేరీతిన ఫలిస్తాయి. లోకంలో ఓ చెట్టే అలా ఉంటే పరలోకవారసులమని చెప్పుకొనే మనమెలా ఉండాలి?

ఆలోచించాలి! అందువల్ల మనం వాక్యసారాంశాన్ని బ్రతుకున చూపగలిగితే మనచే చెప్పబడిన ప్రతి దైవవాక్య వివరణా ఫలిస్తుంది. అనేకులను మారుస్తుంది. మరనేకులను ఆలోచింపజేస్తుంది. దేవుడు మన నుంచి కోరేదదే సుమా!

'క్రైస్తవనాడు' సత్యమేంటో తెలిపేందుకు వెరవదు. అంతకుముందు పెద్ద పెద్ద బోధకులని పిలవబడేవారు చెప్పింది అసత్యమని ఎరిగితే ఖండించుటకు వెనుదీయదు. సత్యమేంటో పాఠకులకు నిర్ద్వందంగా తెలుపుతుంది. అందు తన మన తేడాలుండవు. అసత్యముతో పబ్బంగడుపుతు లోకాన్ని సంపాదించుకొంటున్న వారిని తన రచనలతో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. సరిచేసుకోమని చెబుతుంది. అందుక్కారణం.... దేవుని వాక్యము అసత్యముగా ప్రజలకు చేరితే, అది నమ్మిన అనేకులు నరకానికి చేరుతారన్న బైబిలు సారాంశమే మాచే అలా చేయిస్తుంది. సరిచేసుకొనుటే క్రైస్తవలక్షణం. అలా సరిచేసుకున్న వారెందరోగలరు. వారిని బట్టి దేవునికి స్తోత్రములు చెబుతున్నాం. వారికీ అభినందనలు తెలుపుతున్నాం. అంతేగాని వారి పంచనజేరి నరలోకంలో అదీ ఇదీ సంపాదించేద్దామన్న లోకాశలు మాకులేవు. తద్వారా మా పబ్బం గడుపుకోవాలన్న 'దురాశ' అంతకంటే లేదు. మాకున్నదల్లా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు వివరించుట. అంతకుముందే అందుకనుగుణంగా మా బ్రతుకులను క్రీస్తులో ఆ వాక్య ప్రకారం మలచుకొనుటకు ప్రయత్నించుట. అందుకు నిరంతర సహాయకులైన మన తండ్రియైన దేవుడు, ఆయన ప్రియకుమారుడు మన రక్షకుడైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. మీ ప్రార్ధనా సహకారాలను దానికి తోడై మమ్మల్ని బలపరుస్తున్నాయి. 'క్రైస్తవనాడు'కు తద్వారా మాకు, పాఠకులైన మీకు అట్టి ఆశీర్వాదాలు పొందుటకు కారణభూతుడు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. అందుకు 'దేవునికి స్తోత్రము'. **–ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్ధనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

**<u>పాఠకులకో విన్నపం :</u> 'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**


• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu

• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513



**<u>ANDHRA PRADESH :</u> CHRISTAVANAADU,**
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.


**<u>TELANGANA :</u> CHRISTAVANAADU** C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.


**<u>ఎందుకు?! :</u>**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సత్యవాక్య పోరాటంలో...
13వ సంవత్సరం.

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# దేవుడే తోడు..

## చరస్థిరాస్తులు కారాదు!



'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పట్నుంచీ ఇటు విశ్వాసుల్లోను, అటు సేవకుల్లోను, తుదకు ఇతరుల్లోను ఎన్నో చర్చలకు తెరతీసింది. అందెన్నో కష్టనష్టాలు చూసింది. వ్యయ ప్రయాసలకోర్చింది. అప్పట్నుంచీ ఇప్పటి వరకూ అదే పంథా! అది వీడనిది. కడవరకూ సాగాల్సినది. అందుక్కారణం - అది ప్రభువు ఏర్పరచి, ఈ లోకాన తనవారికోసం మాదిరిగా ఉంచిపోయినదన్నది వాక్యాసక్తిపరుల వివరణ. అదే పంథాలో సాగాలనే సేవకుల్నీ, విశ్వాసుల్నీ కోరుతుంటాం. అలా సాగేటప్పుడు ఏర్పడే అవరోధాల్ని సునాయాసంగా అధిగమించేట్లు చేయుట దేవునికి తగును. క్రీ.శ.2006లో మొదలైన 'క్రైస్తవనాడు' పయణం పదకొండేండ్లు అప్రతిహతంగా కొనసాగింది.. సాగుతుంది.. సాగుతూనే ఉంటుంది. అలా ఇప్పటికి పదకొండేండ్లు దాటి పన్నెండోయేట ప్రవేశించింది. అందుకు 'దేవుడే తోడు' మాకు. సత్యవాక్య నిరూపణకోసం మేం ఎంతకైనా తెగిస్తాం. ఎవ్వరినైనా విభేదిస్తాం. అందు తనమన తేడాలుండవు. 'పరిచర్య దేవునిది.. ఫలితమూ ఆయనదే' అన్న నినాదాన్ని ఎలుగెత్తి చాటుతుంటాం. దాన్ని తోసిరాజని కొందరు మోసగాళ్లు పరిచర్య దేవునిదంటూ చెబుతున్నారేగాని ఫలితం మాత్రం 'మాది' అంటూ ఎకరాలకు ఎకరాలు స్థలాలు కొంటున్నారు. అవన్నీ ప్రస్తుతానికి నిరుపయోగంగానే కనబడుతుంటాయి. అవన్నీ వారికి ఆస్తులేగాని వాటివల్ల క్రీస్తుకే ఉపయోగం ఉండదు. ఇటువంటి మోసగాళ్ళకుమల్లే ఆనాడున్న యేసు శిష్యులు ఆలోచిస్తే వారికి ఇవ్వబడిన సొమ్ములతో ఇశ్రాయేలు దేశంలో ఎంత భాగాన్ని కొనేసి 'తమ పేర్లతోగాని, కుటుంబీకుల పేర్లతోగాని' రిజిష్టర్ చేసుకొని ఉండేవారో! కాని, వారలా చేయలేదు. అందుక్కారణం - వారు యేసుకి శిష్యులు. 'భూమి యెహోవాది' అన్న వాక్య భావాన్ని తమ నరనరాన జీర్ణించుకొని జీవించినవారు. అందుకే కొనలేదు. సేవ ముసుగులో మరి ఈనాడున్న అనేక సేవకుల పరిస్థితో? మీరూ ఆలోచించాలి! పరిచర్యలో ఎవరికైనా 'దేవుడే తోడు' ఉండాలి, భరోసానివ్వాలేగాని ఆస్తులు, స్థలాలు, పొలాలు కాకూడదు. 'దేవుడు తోడున్న' వారి జీవితాలు ఇహానికి సంబంధించిన వాటిని కూర్చుకొనేందుకు వెంపర్లాడవు. వాటిని కూర్చుకొనేందుకు నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా అందర్నీ అడుక్కోరు దేవుడు తోడున్నవారు. దేవుడు తోడున్నవారికి ఈ లోకాన ఏవి సమకూడినా అవి దేవుని పరిచర్యకు పనికొచ్చేవిగానే ఉంటాయి. అంతేగాని లోకాన వారికి, వారి కుటుంబీకులకు ఆస్తులుగా మాత్రం మారవు అని చెబుతున్న దేవుని వాక్యప్రేమికుల మాటలు నేడు ప్రవాహంలా క్రైస్తవులకు చేరుతున్నాయి. వాటిలోగల నిజాయితీని ఆలోచించముంటున్నా అంతే!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C*** **: 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధగ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

**'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగానున్నది సమస్తము నీకు (దేవునికి సేవచేయుచున్నవి

**భూ**మ్మీద మన జీవితాలలో ఎన్నో విపత్తులను చూస్తుంటాం, వింటుంటాం. విన్నవి మనలను ఎక్కువగా భాదించకపోయినా కన్నులారా చూచినవి మాత్రం ఒకింతైనా బాధపరచుట సహజం. ఎందుకంటే మనం ఉన్న ప్రాంతాల్లోనే ఇటువంటివి జరుగుటవలన మనకు బాధనిపిస్తుంది. కొంతమందైతే విన్నవాటి గురించి కూడా చింతిస్తుంటారు. ఆ విపత్తులలో చిక్కుకున్న కుటుంబాలయితే వారి బాధ అంతాయింతాకాదు. వారి ఆర్తనాధాలు ఎంతో మంది గుండెలను కలిచివేస్తుంది. భూమ్మీద కలుగు విపత్తులకు దేవుడు ఒక సమయం సందర్భం పెట్టాడు. భూమ్మీద జరిగే చాలా విపత్తులు తెల్లవారు జామునో లేక అర్ధరాత్రి దాటిన తరువాతో జరుగుచుండుట మనమెన్నో సార్లు చూస్తుంటాం. ఉదాహరణకు 2004 డిసెంబర్ 26 తెల్లవారుజామున సుమారు 4-5 గంటల ప్రాంతంలో సునామీ వచ్చింది. సముద్రంలో జరిగిన అలజడి వల్ల సముద్ర తీరాలలో ఉన్న అనేక ప్రాంతాలు కొట్టుకుపోయాయి. ఆ విపత్తులో దేశం నష్టపోయిన జనం మూడున్నర లక్షల మంది. ప్రజలతో పాటు కోట్లాది రూపాయల ఆస్తినష్టం సంభవించిందని మనకు తెలుసు. తెల్లవారు జామునో లేక అర్ధరాత్రి దాటిన తరువాతో రావటానికి గల కారణం ఏమిటని ఒకసారి ఆలోచిస్తే....

దేవుడు ఏది చేసిన దానికి సమయం సందర్భాలు ఉంటాయి. వృధాగా దేవుడు ఏ పనిని చేయరు. ఎందుకంటే వృధాపరచడానికి దేవుడు మానవుడు కాదని గ్రహించాలి. ఆలోచన లేకుండా చేసేది మానవుడు. ఆలోచించి చేసేది దేవుడు. ఏపనికైనా తగు ఆలోచన ప్రణాళిక లేకపోతే ఏ పని పూర్తి కాదు. వారు ఎంత ప్రయాసపడినా వ్యర్ధమే. దేవుడు మాత్రం ఆలోచించి ప్రణాళిక ప్రకారం చేస్తుండటం పరిశుద్ధ గ్రంథం చదివిన వారికి ఇట్టే తెలిసిపోతుంది! ఆయన విపత్తులను కలిగించడానికి కారణం పరిశుద్ధ గ్రంథంలో నుండి చదివితే......

**యెహోవా పట్టణములోనుండి పాపము చేయువారినందరిని నిర్మూలము చేయుటకై దేశమందలి భక్తిహీనులనందరిని ప్రతి ఉదయమున నేను (దేవుడు) సంహరించెదను.** ★

పై లేఖనం బట్టి దేవుడు ఎందుకు తెల్లవారుజామునే సంహరిస్తున్నాడంటే ఆ సమయంలో అందరు నిద్రలో ఉంటారు. పాపం చేసినవారిని వారి పాపాలు సంపూర్తి అయిన తర్వాత ఆ పట్టణములో ఉండకుండ సంహరిస్తున్నారు. నిద్రలోనే చనిపోయిన వారు దేవుని చిత్తప్రకారం నరకానికో పరదైసుకో వెళ్తారు. దేవుడు మనకు పిల్లలను ఇచ్చుటలో ఒకపద్ధతి పెట్టారు. తీయుటలో ఒకపద్ధతి పెట్టారు. పిల్లలను దేవుడు ఎలా ఇస్తున్నారో చూస్తే......

**తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చుచున్నాడు. కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము** ★

దేవుడు పిల్లలను ఇస్తున్నప్పుడు ఆనందపడే మనం అదే పిల్లల్ని దేవుడు తన యొద్దకు పిలుచునప్పుడు ఎంతో బాధపడతాము. దేవుడు ఇచ్చిన పిల్లలను లోకాన ఉన్నతులుగా తీర్చిదిద్దుటకు దేవుని జ్ఞానంతోను, దేవునియందలి భయభక్తులతోను పెంచాలి. ఆలాగున పెంచినవారు దేవుని చిత్తాన్ని నెరవేర్చిన వారుగా లోకాన గుర్తింపబడుదురు. మనమెలా జీవించాలో, మన పిల్లల్ని ఎలా పెంచాలో సుళువుగా ఎరుగుటకు దేవుని జ్ఞాన గ్రంథమైన పరిశుద్ధ గ్రంథంలో ఉంది. అందును బట్టి దేవునికి స్తుతులు చెల్లిద్దాం. దేవునికే మహిమ ఆలాగున యేసుక్రీస్తులో (వాక్యంలో) మనం జీవిస్తూ దేవుడు మనకిచ్చిన వాగ్దాన లేఖనాన్ని మన బ్రతుకులతో నెరవేర్చుకుంటాము. ఆ లేఖనమేమిటో చూద్దామా మరి....

**ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే.** ★

**క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513**

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.**

4 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
2019 జనవరి 16-31

# ప్రాముఖ్యమైన పరిశుద్ధాత్మ బహుమానం



బిషప్.ఎం.ఎ.పాల్

పరిశుద్ధాత్మ పరిచర్య మరియు యేసుక్రీస్తును గూర్చిన ఒక ముఖ్యమైన ప్రవచనం యెషయా గ్రంథంలో మరియు జెకర్యా గ్రంథంలో వ్రాయబడియుంది.

**ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది దీనులకు సువార్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును చెరలోనున్న వారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకును దు:ఖాక్రాంతులందరిని ఓదార్చుటకును సీయోనులో దు:ఖించువారికిని (ఉల్లాసవస్త్రములు) ధరింపజేయుటకును బూడిదకు ప్రతిగా పూదండను దు:ఖమునకు ప్రతిగా ఆనందతైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు. యెహోవా తన్ను మహిమపరచుకొనునట్లు నీతియను మస్తకీవృక్షములనియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును** (యెషయా 61:1-3)

**దావీదు సంతతి వారిమీదను యెరూషలేము నివాసులమీదను కరుణనొందించు ఆత్మను విజ్ఞాపనచేయు ఆత్మను నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నామీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దు:ఖించునట్లు, తన జ్యేష్ఠపుత్రుని విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై దు:ఖించుచు ప్రలాపింతురు** (జెకర్యా 12:10)

క్రొత్తనిబంధన గ్రంథంలో యేసుక్రీస్తు శిష్యులకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా యేసుక్రీస్తును గూర్చి ప్రవచనాత్మకంగా దేవుని ఆత్మ నడిపింపుతో ప్రకటించడం మనం బైబిల్లో చూడగలం.

**అప్పుడు వారిని పిలిపించి - మీరు యేసు నామమునుబట్టి యెంతమాత్రమును మాటలాడకూడదు, బోధింపను కూడదని వారికాజ్ఞాపించిరి. అందుకు పేతురును యోహానును వారిని చూచి - దేవుని మాట వినుటకంటే నీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి; మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక ఉండలేమని వారికి ఉత్తరమిచ్చిరి. ప్రజలందరు జరిగినదాని గూర్చి దేవుని మహిమపరచుచుండిరి గనుక సభవారు ప్రజలకు భయపడి, వీరిని శిక్షించు విధమేమియు కనుగొనలేక వీరిని గట్టిగా బెదరించి విడుదల చేసిరి** (అపొ.కా. 4:18-21)

యేసు చేసిన పరిచర్యలో పరిశుద్ధాత్మ ఎంతో ముఖ్యపాత్ర పోషించింది. అదేవిధంగా మన జీవితంలో పరిచర్య అనేది అత్యంత ప్రాముఖ్యమైనది. అందుకు మనకు ఎల్లప్పుడు పరిశుద్ధాత్మ నడిపింపు తోడైయుంటుంది.

**నేను నీతో చెప్పవలసినవి ఇంక అనేక సంఘతులు కలవు గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మీరు సత్యమంతయూ గ్రహించునట్లు ఆయన మిమ్మును నడిపించును; ఆయన తనంతట తానే ఏమియూ బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును** (యోహాను 16:12,13)

పరిశుద్ధాత్మ దైవిక వ్యక్తిగా వెల్లడిచేయబడింది. మరియు ఇది స్పష్టంగా సువార్తలో చెప్పబడింది.

**నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును** (యోహాను 14:16,17).

నీవు నాయందు యుంచిన ప్రేమ వారియందు ఉండునట్లు, నేను వారియందు ఉండునట్లును, వారికి నీ నామమును తెలియజేసితిని, ఇంకను తెలియజేసితినని చెప్పెను (యోహాను 17:26).

**తండ్రియొద్దనుండి మీయొద్దకు పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును** (యోహాను 15:26)

**అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుట మీకు ప్రయోజనకరము, నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు, నేను వెళ్లినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును. ఆయన వచ్చి పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకము ఒప్పుకొనజేయును. లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక పాపమును గూర్చియు, నేను తండ్రియొద్దకు వెళుటవలన మీరికను నన్ను చూడరు గనుక నీతిని గూర్చియు ఒప్పుకొనజేయును. నేను నీతో చెప్పవలసినవి ఇంక అనేక సంఘతులు కలవు గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మీరు సత్యమంతయూ గ్రహించునట్లు ఆయన మిమ్మును నడిపించును; ఆయన తనంతట తానే ఏమియూ బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత ఆయన నావాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని** (యోహాను 16:7-15).

క్రీస్తు భూమిపై జీవించిన కాలంలో శిష్యులకు ప్రార్థన ద్వారా పరిశుద్ధాత్మను పొందమని చెప్పారు.

**పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి ఎంతో నిశ్చయముగా పరిశుద్ధాత్మను అనుగ్రహించుననెను** (లూకా 11:13).

యేసుక్రీస్తు తన పరిచర్యాకాలంలో మీకు ఆదరణ కలిగే విధంగా తండ్రిని వేడుకొంటానని శిష్యులకు భరోసానిచ్చారు.

**నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును** (యోహాను 14:16,17).

పునరుత్థాన దినమందు సాయంకాలానా యేసుక్రీస్తు శిష్యులున్న మేడగదిలోనికి ప్రవేశించి వారిమీదకి పరిశుద్ధాత్మ ఊదినట్లుగా క్రింది వచనంలో కనబడుతోంది.

**ఆయన ఈ మాట చెప్పి వారిమీద ఊది - పరిశుద్ధాత్మను పొందుడి** (యోహాను 20:22).

కాని, యేసుక్రీస్తు మీరు శక్తిపొందునంత వరకు పట్టణంలోనే ఉండుడని వారికి చెప్పారు.

**ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదకి పంపుచున్నాను; మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను** (లూకా 24:49).

**అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదైయ, సమరైయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.** (అపొ.కా. 1:8)

పై వాక్యాలనుబట్టి పరిశుద్దాత్మ గూర్చిన ప్రవచనాలు తెలియపరచబడ్డాయి. చాలామంది క్రైస్తవులు ఈ విషయాన్ని గమనించక పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన సత్యాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. పరిశుద్ధాత్మ పరిచర్యను నిర్వర్తించడంకోసం పరిశుద్ధాత్మను బహుమానంగా పొంది పరిచర్యలో జీవించాలని నా హృదయపూర్వక ప్రార్థన.

## పాఠకులకో మనవి!

**'క్రైస్తవనాడు' పేపరు మరియు "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా జరిగే సేవలు మరింత విస్తరించి అనేకుల అక్కరలు తీర్చేందుకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం- 'క్రైస్తవనాడు' కుటుంబాలు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.**




**01 జనవరి**
- ❖ క్రీ.పూ. 45 లో జూలియన్ క్యాలెండర్ అమల్లోకి వచ్చింది.
- ❖ క్రీ.శ. 404లో రోమ్‌లో ఆఖరి గ్లాడియేటర్ పోరాటం జరిగింది.

**02 జనవరి**
- ❖ క్రీ.శ. 1757లో బెంగాల్‌పై దండెత్తిన రాబర్టుక్లైవ్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి కోల్‌కతను ఆక్రమించుకున్నారు.

**03 జనవరి**
- ❖ క్రీ.శ. 1496లో లియొనార్డో డావిన్సీ ఎగిరే యంత్రాన్ని ప్రయోగించి విఫలమయ్యాడు.

**04 జనవరి**
- ❖ క్రీ.శ. గురుత్వాకర్షణ శక్తి గురించి ప్రపంచానికి తెలియజెప్పిన ప్రముఖ శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ జన్మదినం.

**06 జనవరి**
- ❖ క్రీ.శ. 1847లో సుప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగయ్య అస్తమయం.

**08 జనవరి**
- ❖ క్రీ.శ. 1025లో సుల్తాన్ మహ్మద్ ఘజనీ సోమనాథ్ దేవాలయాన్ని దోచుకొని నేలమట్టం చేయించాడు. స్వయంగా తానే ఆలయంలోని జ్యోతిర్లింగాన్ని ధ్వంసం చేశాడు.

**09 జనవరి**
- ❖ క్రీ.శ. 1922లో నోబెల్ బహుమతి గ్రహీత హరగోవిందఖురానా జననం. నేటికీ ఆయన మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు.

**12 జనవరి**
- ❖ క్రీ.శ.1863లో వివేకానందుడి జన్మదినం. ఈరోజును మన దేశంలో 'జాతీయ యువజన దినోత్సవం (నేషనల్ యూత్ డే) గా జరుపుకొంటాం. వివేకానందుడి అసలు పేరు నరేంద్రనాథ దత్తు.

**13 జనవరి**
- ❖ క్రీ.శ. 1879లో సుమారు 160 దేశాల్లో 40 వేల శాఖలతో అలరారుతున్న 'లయన్స్‌క్లబ్' స్థాపకుడు మెల్విన్‌జోన్స్ (అమెరికా) జన్మదినం. 1917 అక్టోబర్‌లో ఆయన తన మిత్రులతో కలసి లయన్స్ క్లబ్‌ను స్థాపించారు.
- ❖ క్రీ.శ. 1915లో ఇటలీలో సంభవించిన భూకంపం 30వేల మంది మరణించారు.

# వృద్ధాప్యం మానవులకు శాపం కారాదు

నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు ధీర్ఘాయు ష్మంతుడ గునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము. నిర్గమా కాండం 20:12

దూరంగా ఒక కాకి కూర్చొని ఉంది. దానికి ఆకలిగా ఉంది. చావడిలోని ముసలి ఎద్దుకు కూడా ఆకలిగానే ఉంది. ఎద్దు నోటికి హితంగాచ, అంత పచ్చగడ్డి కావాలి.. దొరకదు. కాకికి ఎద్దు వెన్నుమీద ఉన్న పుండు కావాలి.. దొరుకుతుంది. కాకి పొడిచినప్పుడు ఎద్దుకు బాధగా ఉంటుంది. నొప్పిగా ఉంటుంది. పౌరుషంగా ఉంటుంది. అంతలోపే ఏడుపు కూడా ఉంటుంది.



పి.ఇమ్మానుయేలు,
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

ఇప్పుడది పనిచేయలేని ముసలి ఎద్దు- వ్యవసాయానికి పనికిరాని ఎద్దుకావచ్చుకాని ఒకప్పుడు ఆ ఎద్దు ఎలా బతికింది రాజులా బతికింది. దాని యజమాని దానిని చూసి గర్వ పడేవాడు. దానికి తోడుగా జత ఎద్దును తీసుకొనివచ్చి రెండిటినీ బాగా అలంకరించి ఊరంతా ఊరేగించి పొంగిపోయేవాడు. "నా ఎద్దుల శౌర్యాన్ని చూస్తారా? అని బండి మీద పుట్టెడు వడ్ల బస్తాలను వేసి ఆ బరువును చేరువులో ఈ మూలనుంచి ఆ మూలవరకూ నా ఎద్దులు లాగుతాయి చూడండి. అని సవాలు చేసాడు. ఊరు ఊరంతా ఆ పరాక్రమం చూడడానికి జమ అయ్యింది. అంతటా ఉత్సవం- ఎద్దులకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది. యజమాని చర్నాకో తోపకముందే అవి అంత బరువును, పుట్టెడు వడ్లను ఈడ్చి అవతల పారేశాయి. ఆ పరాక్రమం నేడు ఆ ముసలి ఎద్దుకు గుర్తుకు వచ్చింది.

ఇవాళ ఆ పరాక్రమాన్ని ఆ యింట్లో గుర్తు చేసుకొనేవారు ఎవరూ లేరు. మురిపెంగా ఆ విషయాన్ని మాట్లాడుకొనేవారూ లేరు. "నా జత ఎద్దు అదృష్టవంతురాలు ముందే చనిపోయింది" అనుకొంది ఆ ఎద్దు.

కాకి మళ్ళీ కావుమంది. ఎద్దు పుండు దానికి రుచి. అదివస్తే? వచ్చి పుండును పొడిస్తే? తోకతో కూడా విసురుకోలేని పరిస్థితి" అని ఎద్దు దీనంగా అనుకొంది. యజమాని దానిని పట్టించుకోడు. ఇప్పుడు అతడి ద్యాసంతా క్రొత్తగా కొట్టంలోకి చేరిన జోడు ఎడ్లగురించే. వయసు ఉండి కళకళలాడుతున్న ఆ జోడు ఎడ్లను చూసి అతడు మురిసిపోతున్నాడు. తనని చూసి? రోత పడుతున్నాడు.

ఒరేయ్!.. అప్పుడే మర్చిపోయావా? నేను నీ దగ్గరకు వచ్చిననాడు నువ్వు ఉత్త పది ఎకరాల అసామివి... ఇవాళ? యిరవై ఎకరాలకు కామందువి... నా రక్తమాంసాలను ఏకం చేస్తేనే కదరా అవినీకు వచ్చింది? అనుకొంది ఆ ఎద్దు. కాని ఆ మాటను ఆ యింట్లో ఎవరు అనుకొంటారు? ఎవ్వరూ అనుకోరు. ఆ యింట్లో కుక్కిమంచంలో కూచుని ఉన్న యజమాని తండ్రి తప్ప.

ఆయన పనికూడ అయిపోయింది. కుటంబం కోసం తన శక్తిని ధారపోసీ ధారపోసీ అంతా ఆవిరి అయిపోయింది. ఇవాళ ఆ ముసలాయన వల్ల ఆ కుటుంబానికి ఎటువంటి లాభంలేదు. అందుకే అతడిని మూల కూర్చోపెట్టారు. మూలనే ఉంచేశారు. కొడుకు పట్టించుకోడు. కోడలు సరిగ్గా అన్నం పెట్టదు. పిల్లలకి తాత అంటే గౌరవంలేదు. గౌరవం కలిగించే మాటలు పిల్లలతో చెప్పాలని ఆ తల్లిదండ్రులకు లేదు.

అప్పుడప్పుడూ ఆ ముసలాయన, ఎవరూలేని సమయం చూసుకొని ముసలిఎద్దు దగ్గరకు వచ్చి కన్నీళ్ళు పెట్టుకుంటాడు. నీ బాధనాకు తెలుసు అన్నట్లుగా చూస్తాడు. ఆ మాటకొస్తే ఆయన బాధమాత్రం ఆ ముసలి ఎద్దుకు తెలియదా?

అదిగో ఆ ముసలాయన్ని కాకిలా పొడవడానికి ఆయన కోడలు వస్తోంది. ఎద్దుకండను పొడవడానికి కాకిరెక్కలు ఆడిస్తోంది. అబ్బా ఎంత బాధగా ఉంటుందో.

వయస్సు మళ్ళిన ఎద్దులను కొనేందుకు కబేళాలు ఉన్నట్టు వయస్సు మళ్ళిన తల్లిదండ్రులను కొనే కబేళాలు లేవు. ఒకవేళ ఉంటేగింటే మనిషి జాతి నిర్మొహమాటంగా వారికి తమ తల్లిదండ్రులను తరలించగలరని దశాబ్దాలు క్రితమే శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. దశాబ్దాలు గడిచిపోయాయి. అదృష్టవశాత్తు అలాంటి కబేళాలు రాలేదు. కాని వాటికి బదులుగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లు, వృద్ధుల శరణాలయాలు, కన్న బిడ్డలు ఉండగా కూడా అనాథలుగా చనిపోయేవారికి దహన సంస్కారాలు చేసే సంస్థలు పుట్టుకొచ్చాయి.

మనం పుడితే నిద్ర మానుకొని జోలపాడి, నిద్ర పుచ్చిన తల్లిదండ్రులు, మనకు జర్వంకాస్తే వాళ్ళ వళు వెచ్చబడ్డ తల్లిదండ్రులు, మనకు దెబ్బ తగిలితే వాళ్ళ కళ్లల్లో నీళ్లు ఉబికే తల్లిదండ్రులు, ఎన్ని ఆశలు పెట్టుకొని, ఎన్ని ఆత్రాలు పెట్టుకొని, ఎన్ని అపురూపాలు అల్లుకొని బిడ్డలను సాకి తరించి ఉంటారు. ఇవాళ వయసు ఉడిగినంత మాత్రాన వారు కానివారౌతారా?

ఇప్పుడు మనం తప్పకుండా రాయి తీసుకొని కాకిని ఎగరగొట్టాలి. ముసలి తల్లి దండ్రుల చేతిలోని ఊత కర్రలను అవతల పారేసి మన భుజాన్ని అసరాగా యివ్వాలి. ప్రతి పండుగ కాలంలోను మన పెద్దల ఒడిలో క్రొత్త బట్టలు పెట్టి కృతజ్ఞతా పూర్వకంగా వారికి నమస్కరించాలి. అలా చేస్తేనే మానవులం, చేయకపోతే? దానవులం!!!

## అకారాది వాడుక శబ్దార్థాలు

బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల,, చర్చ్ ఆఫ్ క్రైస్ట్,
చీపురుపల్లి, విజయనగరం జిల్లా.



| బైబిల్ పదము | అర్థము |
|---|---|
| అబ్రహాము (ఆది కాం. 17:5) .......................... | సమూహామునకు తండ్రి |
| ఆదాము (ఆది కాం. 2:9) .......................... | ఎర్రని |
| ఇశ్రాయేలు (ఆది కాం. 32:28) ...................... | దేవుని బంటు |
| ఈజరు (సంఖ్యా 26:29) .......................... | సహాయము |
| ఉజ్జీయా (1దిన వృ. 11:44) .......................... | యెహోవాయే నా బలము |
| ఊజు (యోబు 1:1) .............................. | స్థిరము |
| ఋణము (కొలస్సీ 2:13-15, రోమా 1:14) ......... | అప్పు; ఆజ్ఞలను, విధులను మీరుట |
| ఎలీషా (1రాజులు 19:16)......................... | దేవుడే రక్షణయైన వాడు |
| ఏలీయా (1రాజులు 17:1)......................... | యెహోవా నా దేవుడు |
| ఐనోను (యోహాను 3:23)......................... | ఊటలు |
| ఒత్నియేలు (యెహో. 15:17) .......................... | దేవుని శక్తి మంతుడు |
| ఓబద్యా (ఓబ. 1వ.) ................................ | దేవుని ఆరాధించువాడు |
| ఔగుస్తు (లూకా 2:1) .............................. | పూజనీయుడు |
| అంద్రెయ (మత్తయి 10:2) .......................... | పౌరుషము గలవాడు |
| కనాను (ఆది కాం. 9:18) .......................... | పల్లమైన ప్రదేశము |
| ఖజానా దారుడు (ఎజ్రా 1:8;7:21,రోమా16:23)...... | ధనాగారమంతటిపై అధిపతి/ గృహనిర్వాహకుడు |
| గబ్రియేలు (దానియేలు 8: 16) ...................... | దేవుని మనిషి |
| ఘనత వహించిన (లూకా 1:1) ...................... | గౌరవనీయులగు |
| జ్ఞాని (దానియేలు 2:12-14) ...................... | దైవజ్ఞానమునభ్యసించిన విద్వాంసుడు |
| చతుష్టయము (అపో.కా. 12:4) ...................... | ఖైదీలను కాచియుండు నలుగురు రాణువ వారి గుంపు |
| చలువరాయి (1దిన వృ. 29:2) ...................... | ఒక తరహా సున్నపురాయి |
| జక్కయ్య (లూకా 19:1-10) .......................... | పవిత్రుడు |
| టల్మోను (1దిన వృ. 9:17) .......................... | బాధింపబడువారు |
| తబితా (అపో.కా. 9:36) .......................... | జింక |
| థెయొఫిల (లూకా 1:1) .............................. | దేవ ప్రియుడు |
| దర్యావేషు (దానియేలు 5:31) ........................ | రాజు |
| ధన్యవాక్యములు (మత్త 5:3-12,లూకా 6:20-23) .... | దీవెన వచనములు |
| నతనయేలు (యోహాను 1:45) .......................... | దేవుని బహుమానము |
| పనూయేలు (లూకా 2:36) .............................. | దేవుని సముఖము, దేవుని దర్శనము |
| ఫరో (2రాజులు 23:29; యిర్మీ 44:30) ....... | మహా వంశము |
| బర్నబా (అపో.కా. 4:36) .......................... | హెచ్చరిక చేయువాడు |
| భయభక్తులు (మత్త 10:28; లూకా 1:50..) .......... | దేవునికి భయపడుట |
| మరియ (మత్తయి 1:16) .............................. | తిరుగుబాటు |
| యరోబాము (2రాజులు 13:13) ...................... | జనులు విస్తరింతురు |
| రబ్బీ (మత్తయి 23:7) .............................. | బోధకుడు |
| లాజరు (లూకా 16:20) .............................. | దేవుడు సహాయము చేయువాడు |
| వందనముల (రోమా 16:16) .......................... | సుభములు (సలాము) |
| సమూయేలు (1సమూ. 1:20) .......................... | దేవుడు ఆలకించెను |
| శారా (ఆది కాం. 17:15) ........................ | రాణి |
| షద్దాయి (సంఖ్యా 1:6) .............................. | సర్వశక్తి గల |
| హవ్వ (ఆది కాం. 3:20) ........................ | జీవము |
| క్షమాపణ (కీర్తనలు 32:1; 78:3) ................... | ప్రాయశ్చిత్తము నొందుట |

## టిప్ :

- స్వచ్ఛమైన బాదం నూనె చర్మానికి చక్కని టానిక్‌లా పనిచేస్తుంది. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీములు, లోషన్లకు బదులుగా ఆల్మండ్ ఆయిల్ వాడకం మంచి ఫలితాలనిస్తుంది. చలికాలంలో అన్ని రకాల చర్మతత్వాల వాళ్లూ దీనిని వాడవచ్చు. ముఖంతో పాటుగా చేతులు, కాళ్లకు కూడా (చలికి ఎక్స్‌పోజ్ అయ్యేంత వరకు) రాస్తుంటే మాయిశ్చరైజర్‌గా పని చేస్తుంది. చర్మం మీదున్న మచ్చలు, గీతలు వంటివి తొలగిపోతాయి.

## లోకోక్తులు

❖ ఆలోచనకు కార్య రూపం ఇవ్వడం ప్రధానం. లేదంటే ఆలో చన ఆలోచనలాగే మిగి లిపోతుంది. - బుద్ధుడు


❖ ఆత్మ విశ్వాసం మంచిదేగాని, అది శృతి మించితే సమస్యే - గాంధీజీ

❖ దొంగలు కూడా దోచుకెళ్లడానికి చేతకాని సంపద నీలోని విద్య మాత్రమే.

❖ వాయువు, నీరు, వెలుగువలే విజ్ఞానం కూడా అందరికీ అందు బాటులో ఉండేలా ప్రతి ఒక్కరూ తనవంతు సహకారం అందిచాలి. - చిలకమర్తి.

# ప్రకటన గ్రంథము 19

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

7:9 నందు వారు ఖర్జూరపు మట్టలు చేత పట్టుకొనియున్నారు.అనగా ఇది జయమును సూచించును. ఈ మాట ఇచ్చట మరియు యోహాను 12:13 నందు మాత్రమే వాడబడియున్నది.

7:10 నందు "దేవునికిని గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్రము" అనగా దేవుని రక్షణ మనకు సిద్ధము చేసినారు మరియు గొఱ్ఱెపిల్ల తన రక్తమిచ్చి రక్షణ కొనియున్నాడు. (5:8–10, కొలస్సీ 1:2022, 2:14–17, 1కొరింథీ 6:19–20, 1 పేతురు 1:18–23).

7:12 నందు ఆమేన్ అను పదమునకు అర్థము అట్లు నిజముగా జరుగుగాక (2కొరింథీ 1:20)

7:1 2 నందు దేవునికి కలుగవలసినవి 7 విధములుగా చెప్పబడియున్నవి.అనగా స్తోత్రము, మహిమ, జ్ఞానము, కృతజ్ఞతా స్తుతి, ఘనత, శక్తి, బలము (5:12, 19:6–7, హెబ్రీ 13:15–16).

7:14 నందు వీరు మహాశ్రమ నుండి వచ్చిన వారు అని చెప్పబడినది. అనగా 7 సంవత్సరముల కాలములలో శ్రమలు అనుభవించిన పరిశుద్ధులు అని మనము చెప్పుకోవాలి. చివరి 3 1/2 సంవత్సరములను మనము ప్రత్యేకముగా చెప్పుకోవాలి (మత్తయి 24:15–22, దానియేలు 12:1, యిర్మీయా 30:6–9. ప్రకటన 11:15 నుండి 19:21 ఉన్న వాక్య భాగములు ఈ చివరి 3 1/2 సంవత్సరములకు చెందినది.

7:14 నందు గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొనియున్నారు అనగా 7 సంవత్సరముల శ్రమల కాలములో రక్షణ పొంది యున్నారు. కనుక 7 సంవత్సరముల కాలములలో కూడ యూదులైనను అన్యజనులైనను ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువారు రక్షణ పొందుదురు (అపో.కా॥2:16–21, రోమా 1:16, 10:9–17, 1కొరింథీ 6:11, 1యోహాను 1:7, ప్రకటన 1:6, 12:17, 22:17).

7:15–17 నందు విమోచింపబడిన వారు దేవుని సింహాసనము యెదుట పొందుకొను అనేక ఆశీర్వదములను గమనించగలము.

8:1 నందు 7వ ముద్ర విప్పబడినపుడు పరలోకమందు ఇంచుమించు అరగంట సేపు నిశబ్దముగా ఉండెను. అనగా నిశబ్దము వాస్తవముగా ఉండెను కాని

## 8వ అధ్యాయము

8:1 నందు 7వ ముద్ర విప్పబడినపుడు పరలోకమందు ఇంచుమించు అరగంట సేపు నిశబ్దముగా ఉండెను. అనగా నిశబ్దము వాస్తవముగా ఉండెను కాని ఎందుచేత ఇట్లు నిశబ్దము ఉండెనో దానికి గల కారణము ఇచ్చట వ్రాయబడలేదు.

8:2–6 నందు 7వ ముద్ర తరువాత బూరలు ఊదుటకు ముందుగా పరలోకములో సంభవించునది ఉపోద్ధాతముగాను మధ్యంతరముగాను వివరించబడినది. 7 బూరలు ఊదిన పిమ్మట మొదటి 3 1/2 సంవత్సరములు గతించును. 11:15 నందు దీనికి సంబందించిన వివరణ చదువగలము.

8:2 నందు ఏడుగురు దూతలకు ఏడు బూరలు ఇవ్వబడెను. ఎవరు ఈ బూరలు ఇచ్చారో వ్రాయబడలేదు. నాలుగు జీవులలో ఒక జీవి ఏడు బంగారు పాత్రల మాదిరిగా ఇచ్చి ఊదుదురు.అనగా ఈ 7 బూరలు ఊదుట 7వ ముద్ర విప్పుట తరువాత మరియు మొదటి బంగారు పాత్ర కుమ్మరింపబడుటకు ముందు సంభవించును.

8:3 నందు సువర్ణ దూపార్తి పట్టుకొని యున్న దూత యేసుక్రీస్తు అయి యుండవచ్చు. ఎందుచేతననగా ఈ దూత ప్రదాన యాజకత్వము చేయుచున్నాడు (హెబ్రీ 4:14–16, హెబ్రీ 6:20, 7:28, 13:15). సువర్ణ దూపార్తి ప్రదాన యాజకునికి చెందినది (లేవి 16:12, హెబ్రీ 9:4) అక్రమముగా యాజకత్వము చేసి చెడు ఫలితములను అనుభవించిన వారి గురించి బైబిలులో చదువగలము (లేవి 10:1, సంఖ్యా 16:1–19, 2దినవృ 26:19, యెహెజ్కెలు 8:11). దూత యాజక్వము చేసిన తరువాత (8:3–5) ఏడుగురు దూతలు బూరలు ఊదుటకు సిద్దమగుచున్నారు (8:6) ఏడు ముద్రలు మరియు ఏడు బంగారు పాత్రలను పోలి ఏడుగురు దూతలు కూడ క్రమముగా ఒకరి తరువాత ఒకరు ఊదుచుండగా క్రమముగా జరుగు సంఘటనలను మనము చూడగలము. ఈ ఏడు బూరలు 7వ ముద్రలో దాగియున్నవని, మరియు 7వ బంగారు పాత్ర 7వ బూరలో దాగియున్నదని చెప్పుటకు ఆధారములు లేవు. కాని దానికి విరోధముగా 7 ముద్రలు విప్పిన తరువాత 7 బూరలను యోహాను చుచుచున్నాడు మరియు 7 బూరల తరువాత యోహాను 7 బంగారు పాత్రలను చూచుచున్నాడు. మరియు ఈ క్రమము చొప్పువనే సంఘటనలు కూడ సంభవించును. కనుక ఒక సంఘటన సంభవించునపుడు వేరొకటి కూడ సంభవించుచు నుండును అను ఆలోచనలకు స్థాయి లేదు. 7 బూరలు ఊదుచుండగా సంభవించు సంఘటనల వాస్తవమైన సంఘటనలు. అవి సూచనలు కావు ఐగుప్తు దేశములో సంభవించిన తెగుళ్ళు వాస్తవములై యున్నట్లు ఈ సంఘటనలు కూడ వాస్తవములైయుండును. కొందరు 6:12–17 నందు సంభవించు భూకంపము సమాజము ముక్కలగుటకు సూచించునని వ్యాఖ్యానిస్తారు. సూర్యుడు కంబలి వలె నలుపాయెను అనగా క్రీస్తు తృణీకరింప బడియున్నాడని, దేవుడు తన సింహాసనమునుండి పడద్రోయబడి యున్నాడనియు చంద్రబింబమంతయు రక్తవర్ణమాయెను అనగా పొందియున్న అధికారము ధ్వంసము చేయబడెననియు ఆకాశనక్షత్రములు రాలుట అనగా మతనాయకులు పడిపోయిరనియు, ఆకాశమండలము చుట్టబడిన గ్రంథమువలనై తొలగిపొయెను అనగా క్రైస్తవ సంస్థ నాశనమాయెనని వ్యాఖ్యానిస్తారు మరియు 8:7లో ఉన్న పచ్చగడ్డి అనగా సామాన్య ప్రజలనియు మరియు చెట్లు అనగా మానవుని గౌరవమును సూచించుననియు చెప్పుతారు. 8:8లో మండుచున్న పెద్ద కొండ వంటిది ఒక్కటి సముద్రములో పడవేయబడెను అనగా ఆత్మీయమైన బబులోను సముద్రమువలె ఉన్న రాజ్యములలో పడద్రోయబడెననియు ప్రజలు దానిని నాశనము చేసిరనియు మరియు 8:10–11, 9:1 ఆకాశము నుండి నక్షత్రము రాలుట రోము దేశపు పోపునకు చెందినదనియు మరియు 8:12 నందు సూర్య చంద్ర నక్షత్రములు చీకటి కమ్ముట మానవుని మత వ్యవస్థలో ఆత్మీయ చీకటి అనియు మరియు 9:1 నందు అగాధము యొక్క చీకటి అనగా అగాధమును తెరుచుటకు ఉన్న విధానమనియు మరియు 9:2లో ఉన్న చీకటి అనగా మానవుని ఆత్మీయ ఆకాశములో నిజమైన వెలుగుతుడుపే పెట్టబడెననియు 9:3–11 నందు మిడతలు అనగా తప్పుడు మతము వ్యాపించుట అనియు, 9:12–21 నందు 20 కోట్ల గుఱ్ఱపు రౌతుల సంఖ్య అనగా అనేక శతాబ్దములుగా ఐరోపా మరియు ఆసియా ఇకముందు ఇట్టివి సంభవించుట అసాధ్యమా ? మూడవ బూర ఊదినపుడు మాచిపత్రి అను నక్షత్రము ఆకాశము నుండి రాలి నదుల మూడవ భాగము మీదను నీటిబుగ్గల మీదను పడుటచే నీళ్ళ చేదాయెను. అందువలన మనుష్యులలో అనేకులు చచిరి. దేవుడు నీటిని చేదుగాను మధురముగాను మార్చుగలడు (నిర్గమ 15o23–25) పెద్ద నక్షత్రము అనగా మెటియార్ లేక తెలుగులో.. ఉండవచ్చు.

8:12 నందు నాలుగవ బూర ఊదినపుడు సూర్య చంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్ముట చదువగలము. దేవుడు ఐగుప్తులో చీకటి కలుగచేసెను కనుక 8:12 నందు చీకటి కలుగుట సాధ్యమే.

ఇట్లు 8:7–12 నందు నలుగురు దూతలు బూరలు ఊదిరి. వీటి ప్రభావము చెట్లపైనను, గడ్డిపైనను, సముద్రముపైనను, గ్రహములపైనను అనగా ప్రకృతిపై ఉండుట చదువుచున్నాము. ఈ నలుగురు దూతలకున్న అధికారము గురించి ముందుగానే 7:1–3 నందు వ్రాయబడియున్నది. తరువాత 3 దూతలు తమ బూరలు ఊదునపుడు వాటి ప్రభావము నేరుగా మానవులపై ఉండుట చదువగలము.

8:13 నందు ఆకాశ మధ్యమున ఒక పక్షిరాజు ఎగురుచున్నది. ఇంగ్లీషులో దూత అని వ్రాయబడినది. దూతలు ఎగురుట కొరకై రెక్కలు లేకున్నను అవి ఎగురగలవు (14:6–20) ఈ దూత చివరిగా ముగ్గురు దూతలు తమ బూరలు ఊదునపుడు మానవులకు కలుగు శ్రమలు గురించి అయ్యో, అయ్యో, అయ్యో అని చెప్పుట చదవగలము. ఈ ముగ్గురు దూతల వలన మానవులకు క్రింది విధముగా హాని కలుగును.

1. అగాధము నుండి వచ్చిన దయ్యము వలన మానవులు 5 నెలల వరకు భాధించబడిరి (9:1–12)
2. అగాధము నుండి వచ్చిన దయ్యముల వలన భూప్రజలలో మూడవ భాగము చంపబడిరి (9:13–21)
3. సాతానుడు చివరి 3 1/2 సంవత్సరములు మానవులను నశింపచేయుటకు భూమిపై పడద్రోయబడెను (11:14, 13:18) మిడతల వలె సాతాను సైన్యము (ప్రకటన 9:1:11) 5వ బూర ఆనాటి ప్రజలు

మొదటి గా అయ్యో అను శ్రమ (ప్రకటన 8:13) 5వ దూత బూర ఊదినపుడు ఆగాధము నుండి మిడతలు భూమిపైకి వచ్చును. అవి గుఱ్ఱములను పోలి ఉండును. స్త్రీల తల వెంట్రుకల వంటి వెంట్రుకలు, సింహపు కోరల వలె పండ్లు, తేళ్ళ తోకలవంటి తోకలను కొండ్లును కలిగి ఉండును. వాటి తోకల ద్వార 5 నెలల వరకు మనుష్యులకు హాని చేయును, మనుష్యులు బాధ అనుభవిస్తారు. ఈ సాతాను సైన్యము దేవునిచేముద్రించబడిన 144000 ఇశ్రాయేలు ప్రజలకు ఏ కీడు చేయవు (ప్రకటన 7:3, 9:4).

(20వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4

NGO CONSULTENCY
Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com
PRAISE THE LORD
Cell: 9494026841

# ఎవరైనా మీ బైబిలు లో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలి.. అంతేగాని మీ గ్రంథాల్లోనూ తప్పులున్నాయనుట భ్రష్టత్వానికి పరాకాష్ట!


**మ**న కుటుంబీకుల ప్రవర్తనల్లో ఎవరైనా పొరబాట్లున్నట్లు భావించి మనకు తెలిపితే అవి సద్విమర్శలుగా స్వీకరించాలి. అందుకు తగ్గ వివరణతో ఆ యా ప్రవర్తనల్లో చెడు లేకుంటే లేదని చెప్పాలి. వారు అపోహపడ్డారని నిరూపించగలగాలి. అది సంస్కారుల లక్షణం. అంతేగాని వారిని పట్టుకొని మీలోను, మీ కుటుంబీకుల్లోను అంతకు మించిన పొరబాట్లు న్నాయి అని ఎదురు చెప్పుట కుసంస్కారం. వారికి అది కోపోద్రేకాన్ని కల్గిస్తుందేగాని మనయెడల సద్భావం కల్గించదన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మనల్ని ప్రశ్నించిన ఎదుటివారిని చిరునవ్వుతో పలుకరించి మన కుటుంబ సాక్ష్యాన్ని నిరూపించుకొనుటే శ్రేయస్కరం. నిరూపించుటకు మన సాక్ష్యం లోకంలో బాగుండాలి. ఎప్పుడూ అలా ఆలోచించండి! పరిశుద్ధ గ్రంథంలో(బైబిల్లో) తప్పులున్నాయంటే వారు ప్రశ్నించే వాటిని విని తగు వివరణ ఇవ్వాలి. పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడి ప్రపంచానికి తెలియబడుతున్న తండ్రియైన దేవునిలోను, మన ప్రభువైన యేసుక్రీస్తులోను ఎటువంటి తప్పులు లేవుగా! వారి మహోన్నతత్వం వివరించుటకు సంకోచ మెందుకు? పరిశుద్ధ గ్రంథం చదువని వారికి, చదివింది గ్రహించని వారికి అన్నీ సంకోచాలే. కాబట్టి వారు చెప్పలేరు. 'క్రైస్తవనాడు' పాఠకులు అలా కారాదన్నదే మా ఆకాంక్ష. అందుకోసమే పరిశుద్ధ గ్రంథంలో గల అనేక సంగతులను వివరించుటకై 'క్రైస్తవనాడు' మొదట్నుంచీ బహు సంతోషంతో సంకల్పించింది. ఆ సంకల్పాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలంటే యేసు దగ్గరకే వెళ్లాలని మత్తయి 11:28లో చూడగలం. అందుకే ప్రతి ప్రశ్నకు యేసు (వాక్యం) నొద్దకు 'క్రైస్తవనాడు' వెళ్తుంది. **'నా దగ్గరకు వచ్చి నేర్చుకొనుడి'** అని యేసుక్రీస్తువారే అభయ మిచ్చారు. పరిశుద్ధ గ్రంథం చదువుతూ ధ్యానిస్తుండగా గ్రహింపును ఇచ్చేది ఆయనే. అది మా యెడలనూ నెరవేరుస్తున్న 'దేవునికి స్తోత్రము'

**– బ్రదర్ వైకెయార్.**

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

❒ మనిషి మెదడు మెమొరీ స్టోరేజీ సామర్థ్యం... 2.5 పెటాబైట్లు లేదా 10లక్షల గిగాబైట్లు. అర్థమయ్యేలా చెప్పాలంటే, మన మెదడును ఒక డిజిటల్ వీడియోను రికార్డర్ అనుకున్నామనుకోండి... అందులో 30లక్షల గంటల టీవీ షోలు రికార్డు చేసుకోవచ్చు.



❒ తూనీగ గంటకు 50నుంచి 60మీటర్లు ప్రయాణిస్తుంది.


❒ శరీరంలోని కండరాలన్నిటిలోకీ నాలుకే బలమైనది.

❒ 8,000 మెగా టన్నుల బరువుండే బాంబుల్లో ఎంత శక్తి ఉంటుందో సాధారణ తుఫానుకు అంత శక్తి ఉంటుంది.

❒ క్రెడిట్ కార్డు బిల్లులు సక్రమంగా చెల్లిస్తున్నది నలుగురిలో ఒక్కరే.

❒ నీలికళ్లు ఉన్నవారు చీకట్లో మిగతా వాళ్లకంటే కొంచెం ఎక్కువ దూరం చూడగలరు.

❒ గుండె రోజుకు సగటున లక్షసార్లు కొట్టుకుంటుంది.



❒ యు.ఎస్.లో చెవులు బాగా పనిచేసే వారి కంటే చెవిటి వారి డ్రయివింగే బాగుందనే ఒక రికార్డు ఉంది.

❒ ఆహారధాన్యాలు నాశనం అవటానికి ఇతర కారణాలు ఎన్ని ఉన్నా వాటిలో 1/3 వంతు మాత్రం ఎలుకల వల్లే.

❒ ఐర్లాండ్‌లో మొత్తంలో పండుతున్న బార్లీ పంటలో ఏడు శాతం పూర్తిగా ఆ దేశ ఫేవరేట్ బీర్ అయిన 'గిన్నిస్ బీర్' తయారీకే ఉపయోగిస్తున్నారట.

❒ అమెరికాలో పొడవైన హైవే రూట్ నెంబర్ 6. ఆ రోడ్డు మసాచ్యుసెట్స్ నుంచి ప్రారంభమై పద్నాలుగు రాష్ట్రాలను కలుపుతూ కాలిఫోర్నియాలో ముగుస్తుంది.

❒ ప్రపంచం మొత్తం మీద బాగా ఎత్తైన ప్రదేశంలో నిర్మించిన విమాణాశ్రయం బొలీవియాలోని లా పాజ్ విమానాశ్రయం.

❒ టెలిఫోన్‌ను కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రహంబెల్ తన తల్లి, భార్యలతో ఫోన్‌లో మాట్లాడలేకపోయాడు. వాళ్లిద్దరూ పుట్టుకతోనే చెవిటివాళ్లు.

❒ అధికారిక రాజధాని లేని ఒకే ఒక్క దేశం నౌరు. ఆస్ట్రేలియా ఖండంలోని దేశమిది. ప్రభుత్వ కార్యాలయాలన్నీ యారెన్ అనే జిల్లాలో ఉంటాయి కాని దాన్ని రాజధానిగా పరిగణించరు.

❒ మనిషి పరిగెత్తే వేగం (గంటకు 25 మైళ్లు) చిరుత పులి (గంటకు 60 మైళ్లు)తో పోలిస్తే సగంకన్నా తక్కువ.

❒ ప్రపంచంలో కార్లు, మనుషుల నిష్పత్తి ప్రకారం ప్రతి పదకొండు మందికీ ఒక కారు చొప్పున ఉంది.

❒ ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి సుమారు మూడు లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతుంటే అందులో పావువంతు చైనీయులే.



❒ మామూలు వ్యక్తుల్లో కన్నా కవలల్లోనే ఎడమచేతి వాటంవారు ఎక్కువని ఒక సర్వేలో తేలింది.

❒ అమెరికా, నెదర్లాండ్స్ జాతీయగీతాల్లో ఆయా దేశాల పేర్లుండవు. ప్రపంచం మొత్తమ్మీదా అలాంటి జాతీయగీతాలున్న దేశాలు ఆ రెండే.

❒ బిజినెస్ చేయటంలో జపాన్, పెరూ దేశాల మహిళలు పురుషుల కంటే ఎక్కువ ఉత్సాహవంతులు.




They shall become one flesh

Christian Marriage Bureau

a part of

SAM KUMAR INTERNATIONAL MINISTRIES

CHRISTIAN MARRIAGE BUREAU SAM KUMAR INTERNATIONAL MINISTRIES

క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం

మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?

మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజి బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :

✦ మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
✦ ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
✦ మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
✦ విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు Whatsapp చేయండి.



SAMKUMAR INTERNATIONAL MINISTRIES

www.samkumar.org.in



Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్

రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com

LIVING WORD
Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Living Word
Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota,
Chairman, LWT College.

Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL





నేడు సంఘాల్లో ముఖ్యంగా గమనించాల్సింది ఏది దైవాత్మ? మరేది దైవాత్మ ముసుగేసుకున్న దురాత్మ?

..............................

వ్యవసాయంలాంటి సేవను వ్యాపారంగా మార్చేస్తున్న సేవకులను చూడాల్సిరావడం మన ధౌర్భాగ్యం. కనీసం ఇప్పట్నుంచైనా యేసులా **'తండ్రి ఇల్లును వ్యాపారపు ఇల్లునుంచి వ్యవసాయపు ఇల్లుగా'** మార్చాల్సిన అవసరం మనందరిపైనా ఉందని గుర్తిద్దాం.. ముందుకెల్దాం.

**– బ్రదర్ సామ్యూల్ తాటికొండ,** విశాఖ.





సృష్టికర్త ఐన దేవుడు చాలా మంచివాడని ప్రకటిద్దాం!
క్రీస్తు యొద్ద దేవుని మంచితనాన్ని
నేర్చుకొని, మనుషుల చెడుతనాన్ని
తరమండి... మనుష్యులను తరమబాకండి...
మనుష్యుల మనస్సును దేవుని
మనస్సుగా మార్చబడును...

తెలివి లేనివారికి తెలివిని పుట్టించే యేసు మాటలు
Livebibleministries.com
ద్వారా వినండి & వినిపించండి. దేవుడిచ్చు
నిత్యసంతోషమును కష్టపడి సంపాదించండి!
షేక్ గెర్షోమ్ (క్రైస్తవుడు)
సెల్ : 7396527715

# బతుకు భయంలో బోధకులు?
# వారి చుట్టూ బౌన్సర్లు (బాడీగార్డులు)?!

**తె**లుగు రాష్ట్రాల్లో టివిల ద్వారానో.. రుమాళ్లు, నూనెలు తదితర వస్తువులు అమ్ముకోవడం ద్వారానో లేక సంఘాలు కట్టాలి, తమకోసం తమ కుటుంబాలకోసం సామ్రాజ్యాలు (?) నిర్మించాలన్న భ్రష్టకోరికతోనో.. విశ్వాసుల్ని బురిడీ కొట్టించి.. కొటిస్తూ పబ్బం గడుపుకొంటున్న బోధకులెందరో బతుకు భయంతో కొట్టుమిట్టాడుతున్నారన్న చర్చలు ఊపందుకొంటున్నాయి. అందుకు తగ్గట్లే ఆ యా బోధకులు తామెక్కడ ఉంటున్నారో.. తమ భార్యాబిడ్డలు ఎక్కడుంటున్నారో కూడా ఎవరికీ తెలియకుండేట్లు బహు జాగ్రత్తలు తీసుకొంటున్నారని వింటున్నాం. వారి గురించి ఆ యా బోధకుల సంఘ విశ్వాసులకే తెలీదు. కొన్ని చోట్ల ఆ సంఘపెద్దలకు సహితం ఆ సంగతులు తెలియదు.

బోధకులు రహస్యంగా అనగా తమ నివాసం, తదితర విషయాలు మరుగుచేయాల్సిన అవసరమెందుకు? ఇది అనేకుల ప్రశ్న! యేసు, ఆయన శిష్యులు నాడు అందరిలోను తిరిగారు. అందరియెడల తమ ప్రేమను చాటారు. తమ క్రియల్ని అందరి ఎదుట చేసారు. అందుకే తనను బంధించడానికొచ్చిన సైనికులతో – నేను మీ మధ్యనే ఉన్నాను కదా అని యేసు అన్నట్లు పరిశుద్ధ గ్రంథము సాక్ష్యమిస్తుంది. మరి నేడు అనేకమంది బోధకులు ప్రజలతో ఎందుకు మమేకమవలేకున్నారు? విశ్వాసుల్ని.. అక్కరగలవారిని దర్శించట్లేదు ఎందుకు? అందుక్కారణం – వారికున్న డబ్బే అంటున్నారెందరో! డబ్బు భయం పట్టుకుంది వారికి. ఎవరేమి చేస్తారో, ఎవరేమి అడుగుతారో, ఇవ్వకుంటే ఏమౌతుందో అన్న బెంగ ఆ యా బోధకుల బతుకుల్లో సుస్పష్టంగా చూడగలం అన్నది వారిని దగ్గరగా గమనించే వారి చర్చల్లో సారాంశం.

బోధకుల చుట్టూ బౌన్సర్లు (బాడీగార్డులు) కనబడుట వింత! కడుశోచనీయం!! వారినోటంట మనల్ని కాచేవాడు దేవుడు. ఆయన కునకడు నిద్రపోడన్న బోధ నిరంతరం ప్రవాహంలా వెల్లు వెత్తుతుంటుంది. "విశ్వాసుల్నేమో దేవుడు రక్షిస్తాడా! వీళ్లనేమో బౌన్సర్లు రక్షిస్తారా!!" అన్న ఆలోచన ఆ యా బోధకులకుగాని, వారినే గుడ్డిగా అనుసరించే లేక అభిమానించే విశ్వాసులకు కలుగకుండుట దౌర్భాగ్యం కాదంటారా? పోనీ ఆ యా సంఘాల్లోనున్న విశ్వాసులేమైనా అక్షరజ్ఞానం లేనోళ్లా? అంటే కాదనే చెప్పగలం. అందు ఎందరో ఉన్నత చదువరులు, ఉన్నతోద్యోగులు, వాపారస్తులు, సమాజంలో పలుకుబడి కలిగినవారూ కనబడుతుంటారు. కనీసం వారైనా తమ బోధకులు చేస్తున్నది దేవుని చిత్తానుసారమా కాదాయని ఆలోచించి పరీక్షించాల్సిన అవసరం లేదంటారా? ప్రతిదాన్ని, ప్రతీవారిని, తుదకు తమ్మును తామే నిరంతరం పరీక్షించుకుని దేవునికిష్టులుగా బతకమనే పరిశుద్ధగ్రంథం ఘోషిస్తోందన్నది వారికి కనబడదా? ఇది వాక్యంలో పట్టున్నవారి ప్రశ్న! హితవు కూడాను!! అటువంటి హితోక్తులు వినుట శ్రేయస్కరం. అలా పరీక్షించు కొంటూ తమ్ముతాము నిరంతరం దేవునికి అప్పగించుకొంటూ బతికే బోధకులున్న సంఘాల్లో నున్న విశ్వాసులు ధన్యులు. వారు ఎవర్నీ మోసం చేయరు.. వారినెవరూ మోసగించలేరు. అలాంటి'వారందరూ' సేవకు సహకరిస్తూనే ఉంటారు. అందు తన మన భేదం చూడరు. సేవ దేవునిది అన్న నిజాన్నెరిగిన వారై అందరికీ సహకరిస్తూ యేసుకు శిష్యుల్లా లోకాన ఓ వెలుగు వెలుగుతారు. ప్రియ సంఘమా (అంటే మనమే.. బిల్డింగులు కావు) ఇప్పటివరకు వేరేవిధంగా ఉన్నారేమో! ఓసారి చూసుకోండి.. బతికున్న ప్రతిదినం మనల్ని మనం వాక్యానుసారం సరిచేసుకొంటూ సాగి'పోదాం'! సమాజానికి యేసు, నాడున్న ఆయన శిష్యుల్లా బోదిద్దాం.. సహకరిద్దాం. అలాంటి వారెవరికీ బౌన్సర్లు ( బాడీగార్డులు) రక్షణగా ఉండాల్సిన అవసరం లేదు.. రాదు. దేవుడే రక్షకుడు.. శిక్షకుడు అని ఎరుగుటే విజ్ఞుల లక్షణం. దేవునిలో అలా ఉన్న వారందర్నీ సాటి సమాజం ప్రేమిస్తుందేగాని హాని చేయదు. అలాంటి దేశంలోనే, దినాల్లోనే మన మున్నాం. దేవుడు తద్వారా ప్రజలు, ప్రభుత్వాలు ప్రేమించి కాచి కాపాడే స్థితికి బోధకులు ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బోధకుల జీవనం ఆ విధాన సాగితే విశ్వాసుల జీవనమూ అదేవిధానాన్ని లోకానికి కనబరుస్తుంది.

క్రైస్తవ బోధకులు, నాయకులు, విశ్వాసులు ఇలా ఎవరైతేనేం అందరం దేవుని రక్షణతో ముమ్ముందుకు సాగుతూ మన తర్వాతి తరాలకొక మాదిరి ఉంచిపోదాం.. బౌన్సర్ల సంస్కృతి మనకు అనుసరణీయం కాదు. అటువంటి మాదిరి క్రైస్తవ సమాజానికి అలవర్చుట తగదన్నవారెందరో. వారి మాటల్లోగల నిజాయితీని అందరూ గుర్తించాలి. ఇప్పటికిది సశేషం.

**– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

**ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును (కీర్తనలు 37:23)**

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.